## క్యాటగిరీ : యంగ్ అచిఎవెర్ అఫ్ ది ఇయర్ - సోషల్ సర్వీస్

**విజేత పేరు :** సబీనా జేవియర్

---

**వయస్సు : 40 సం | సంస్థ : హీల్ ఏ చైల్డ్ ఫౌండేషన్**

**డెసిగ్నేషన్ : ఫౌండర్ అండ్ ట్రస్టీ మెంబెర్ | ఎస్టాబ్లిషెడ్ : 07.06.2010 | లొకేషన్ : హైదరాబాద్**

## ప్రొఫైల్:

నిరుపేద కుటుంబాలకు చెందిన చిన్నారులకు ఏమైనా జబ్బు చేస్తే దేవుడి పైన భారం వేస్తుంటారు తల్లి తండ్రులు.రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితిలో బిడ్డలకు ఖరీదయిన వైద్యం అందించే స్తోమత ఉండదు .

ఇలాంటివారికి అండగా నిలిచి ఆ పిల్లలకు ఉచిత వైద్యనీ అందిస్తున్నారు హీల్ ఏ చైల్డ్ ఫౌండేషన్. చికిత్సకు డబ్బులు లేక ఏ చిన్నారి ప్రాణాలను పోగొట్టుకొకూడదు అనే ఆశయం తో స్థాపించింది ఈ చారిటబుల్ ట్రస్ట్.

దీని ఫౌండర్ అండ్ ట్రస్టీ సబీనా జేవియర్ ప్రముఖ హాస్పిటల్ సహాయంతో ఎందరో చిన్న పిల్లలకు సహాయం అందిస్తున్నారు .

## కార్యకలాపాలు:

- దాతల అండ దండలతో సేవ్ సిక్ చిల్డ్రన్ పేరు తో క్యాంపైన్ నడుపుతుంది ఈ ట్రస్ట్ .
- గత 9 సంవత్సరాలలో తీవ్రమైన జబ్బులతో బాధపడుతున్న 530 పైగా పిల్లలకు వైద్యానికి ఐనా ఖర్చు భరించింది.
- మరోవైపు అనాథాశ్రమం లోని పిల్లలకి వారం వారం చెకప్ చేయిస్తున్నారు . వివిధ ప్రాంతాల్లో ఉండే పిల్లలకు ఏడాదికి మూడుసార్లు వైద్య పరీక్షలు అందిస్తున్నారు .

ఈ ఫౌండేషన్ తరుపున సిక్ చిల్డ్రన్ కి సేవ చేయడానికి కృషి చేస్తున్న సబీనా జేవియర్ ను యంగ్ అచిఎవెర్ అఫ్ ది ఇయర్ అవార్డును అందిస్తున్నారు సాక్షి మీడియా గ్రూప్స్.